# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 30 సెప్టెంబర్ 2023


## పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

పులివెందుల రూరల్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :




పులివెందుల పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ శుక్రవారం పరిశీలించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల పట్ల, మత్తు పానీయాల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. గంజాయి, మట్కాపై ఉక్కు పాదం మోపుతామన్నారు. స్పందనలో వచ్చిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి తగిన న్యాయం చేస్తామన్నారు. మహిళల భద్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తామని తెలిపారు. ఎలాంటి సమస్య వచ్చినా సత్వరమే పరిష్కారమయ్యేలా చూస్తామని ఎస్పీ వెల్లడించారు.

## బురదలో పడి భవన కార్మికుడు మృతి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :



ప్రమాదవశాత్తు బురదలో పడి ఓ భవన కార్మిక మేస్త్రీ మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం మదనపల్లెలో జరిగింది. చంద్రాకాలనీకి చెందిన రెడ్డప్ప(40) భవన నిర్మాణ కార్మిక మేస్త్రీ. శుక్రవారం ఉదయం సమీపంలోని ఓ హోటల్‌లో టిపిన్ చేస్తూ ప్రమాదవశాత్తూ బ్రిడ్జిపై నుంచి కిందపడిపోయాడు. బ్రిడ్జి కింద నీటి మడుగు ఉండడంతో బురదలో కూరుకుపోయి ఊపిరాడక అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకొన్న రెండవ పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ప్రమాదవశాత్తు పైనుంచి కిందపడి మరణించినట్లు స్థానికులు చెప్పడంతో మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. ఇతనికి భార్య, పిల్లలు కలరు.

## జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సైనికుల్లా పని చేస్తాం

### గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాష



కడప సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సైనికుల్లా పనిచేసి పేద బడుగుబాలహీన వర్గాల గడప గడపకువెళ్లి సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందని ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. స్థానిక 46/2 వ డివిజన్ శాస్త్రి నగర్, సచివాలయం-2 లోని డి ఎం. అండ్ హెచ్ ఓ కార్యాలయ వీధి వద్ద దర్గా మిట్ట వీధి పలు వీధులు ప్రాంతాలను సందర్శించారు. శుక్రవారం స్థానిక 46/2 డివిజన్ కార్పొరేటర్ ఎం. వెంకటగిరి శ్రీదేవి, ఎం.వి. రామచంద్రా రెడ్డి, ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో సచివాలయం-2 పరిధిలోని శాస్త్రి నగర్, సచివాలయం-2 లోని డి ఎం. అండ్ హెచ్ ఓ కార్యాలయ వీధి వద్ద దర్గా మిట్ట వీధిలో పలు వీధులు, ప్రాంతాలలో గడప గడపకూ మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తొలుత డి ఎం. అండ్ హెచ్ ఓ కార్యాలయ వీధి వద్ద దర్గా మిట్ట వీధి నుండి ఎస్.బి.అంజాద్ బాషా ప్రారంభించారు. 121వ రోజైన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఉప ముఖ్యమంత్రికి అభిమానులు, నగర ప్రజానీకం, మహిళలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉపముఖ్య మంత్రి... రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్య మంత్రి అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డులోని అన్ని ఇళ్లకు తిరుగుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్‌లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ధి చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎం. వెంకటగిరి శ్రీదేవి, ఎం.వి. రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ, మార్కెట్ యార్డు చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, వైస్ చైర్మన్ ఇబ్రహీం మియా, కార్పొరేటర్లు రామకృష్ణ రెడ్డి, ఇతర కార్పొరేటర్లు, నాయకులు అఫ్జల్ ఖాన్, నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ తోట కృష్ణ, పెద్దిరెడ్డి రామ్ మోహన్‌రెడ్డి, అహ్మద్, బి హెచ్ రహీం, బాదుల్లా, జయ చంద్రా రెడ్డి, పసుపులేటి మనోజ్, పస్తం అంజి, మాజీ ఎమ్మెల్సీ పోచం రెడ్డి సుబ్బా రెడ్డి, నాయకురాళ్లు టి.వి. సుబ్బమ్మ, పత్తి రాజేశ్వరి, నారాయణమ్మ, కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆటో, టాక్సీ వృత్తికి గౌరవం పెరిగింది

### కలెక్టర్ గిరీషా పీఎస్

### రాయచోటి జిల్లా వ్యాప్తంగా లబ్దిదారులకు రూ.7.99కోట్లు విడుదల





రాయచోటి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమ ఒరవడితో పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా వరసగా 5వ ఏడాది వైఎస్ఆర్ వాహన మిత్ర పథకం ద్వారా జిల్లాలో 7999 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.7.99 కోట్లు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ తెలిపారు. శుక్రవారం విజయవాడ విద్యాధరపురంలో నిర్వహించిన బహిరంగ సభ నుంచి వర్చువల్ విధానంలో వైఎస్ఆర్ వాహన మిత్ర 5వ ఏడాది లబ్ధి మొత్తాన్ని లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కంప్యూటర్ బటన్ నొక్కి ప్రారంభించారు. రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాలు నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి గాను వైఎస్ఆర్ వాహన మిత్ర పథకం ద్వారా జిల్లాలో అర్హులైన లబ్ధిదారులు 7999 మందికి ఒక్కొకక్కరికి రూ.10వేలు చొప్పున మొత్తం రూ.7.99 కోట్లు వారి ఖాతాకు జమ చేయడం జరిగిందన్నారు. గతంలో దేశంలో ఎక్కడా ఎవరూ చేయని విధంగా ప్రభుత్వం ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ప్రత్యేక గౌరవం కల్పించిందన్నారు. కార్యక్రమంలో రాయచోటి మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా జిల్లా రవాణాశాఖాధికారి పి.దినేష్‌చంద్ర, రాయచోటి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ విజయభాస్కర్ ప్రసంగించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్, మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ విజయ భాస్కర్, జిల్లా రవాణా శాఖాధికారి పి.దినేష్ చంద్ర వైఎస్ఆర్ వాహనమిత్ర పథకం కింద రూ.7.99 కోట్లు విలువైన మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఆటో, ట్యాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు.

### కడప జిల్లా వ్యాప్తంగా 11,09,40,00లు విడుదల : ఆర్‌డిఓ

రాష్ట్ర ప్రభుత్వం ఆటో, టాక్సీ వృత్తినే నమ్ముకున్న పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసాతో.. సమాజంలో గౌరవాన్ని కూడా పెంచుతోందని డిఆర్వో గంగాధర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడ విద్యాధరిపురం బహిరంగ సభ నుండి.. "వైఎస్ఆర్ వాహన మిత్ర" 5వ ఏడాది లబ్ది మొత్తాన్ని.. వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కంప్యూటర్ బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి డీఆర్వో గంగాధర్ గౌడ్‌తో పాటు.. రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ బి.విజయలక్ష్మి, టిటిడి బోర్డు మెంబర్ యానాదయ్య, పూసర్ల (కృష్ణ బలిజ) కార్పొరేషన్ డైరెక్టర్ విజయ కుమారి, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ టి. పి. వెంకట సుబ్బమ్మ లు హాజరయ్యారు. సీఎం వీడియో కాన్ఫిరెన్సు ముగిసిన అనంతరం "వైఎస్ఆర్ వాహన మిత్ర" ద్వారా ఈ ఏడాది జిల్లాలో లబ్ది పొందిన 11,094 మంది ఆటో, టాక్సీ ఓనర్లకు మంజూరయిన రూ.11,09,40,000ల మెగా చెక్కును గౌరవ అతిథులతో కలిసి డిఆర్వో గంగాధర్ గౌడ్ లబ్దిదారులకు అందజేశారు. వైఎస్సార్ వాహన మిత్ర' పథకానికి సంబంధించిన సలహాలు, ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెం. 1902కు కాల్ చేసి సమస్యలను తెలియ జేయవచ్చన్నారు. కార్యక్రమంలో మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ విజయ భాస్కర్ కూడా హాజరయ్యారు.

## ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

### బద్వేలు ఆర్‌డిఓ కార్యాలయంలో జగనన్నకు చెబుతాం కార్యక్రమంలో కలెక్టర్ విజయ్‌రామరాజు

బద్వేల్ సెప్టెంబర్ 29, ప్రభాతవార్త




స్థానిక సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం అందించేలా.. "మండల స్థాయి జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. శుక్రవారం బద్వేలు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో.. మండల స్థాయి "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు.. ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా.డి. సుధ, బద్వేలు మున్సిపల్ చైర్మన్ వి.రాజగోపాల్ రెడ్డి, జేసీ గణేష్ కుమార్, బద్వేలు ఆర్డీవో వెంకట రమణ.. హాజరై ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రానికి రాలేని వారి సమస్యలను స్థానికంగానే పరిష్కరించే దిశగా.. మండల స్థాయిలో ప్రతి బుధ, శుక్ర వారాల్లో ఒక్కొక్క రోజు ఒక్కో మండలంలో.. "జగనన్నకు చెబుదాం" స్పందన కార్యక్రమాన్ని నిర్వహించేలా ప్రభుత్వం అత్యంత ప్రధాన్యతతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామ స్థాయి సమస్యలు.. మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అయ్యేలా మండల స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజల సమస్యలకు మెరుగైన, వేగవంతమైన పరి ష్కారం అందించే దిశగా.. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. అర్హతలు ఉండి ప్రభుత్వ పథకాలు అందుకోలేని వారు.. వెంటనే వారి పరిధిలోని సచివాలయాల్లో దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ పథకాల లబ్ది పొందాలన్నారు. "జగనన్నకు చెబుదాం" కార్యక్రమం ద్వారా అంది న దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరిం చాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎక్కువగా భూసమస్యలు, ఇంటి పట్టా సమస్యలు, కరెంటు మీటర్ల సమస్యలు ఉన్నాయని.. ప్రజల అర్జీలకు అధికారులు అందించే పరిష్కార నివేదికలు.. స్పష్టంగా ఉండాలని.. ఇందులో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా. సుధ మాట్లాడుతూ.. ప్రజల వద్దకు పాలన అనేది క్షేత్ర స్థాయిలో సుస్పష్టంగా కనిపిస్తోందని.. అన్ని విభాగాలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు బద్వేలు పట్టణంలో ప్రత్యక్షం కావడంతో.. "ప్రజల వద్దకే పాలన" సుస్పష్టంగా దర్శనమిస్తోందని ప్రశంసించారు. స్థానిక ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామసచివాలయాల్లోనే స్థానిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న కలెక్టర్, జిల్లా అధికారులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు

### -ఎల్లటూరు శ్రీనివాసరాజు

రాజంపేట,సెప్టంబర్ 29 ప్రభాతవార్త;



రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేని విదంగా ప్రస్తుత ప్రభుత్వం తయారైందని జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గ నాయకులు డిఆర్‌డిఏ మాజీ రాష్ట్ర అదికారి ఎల్లటూరు శ్రీనివాసరాజు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలోని మారుమూల గ్రామమైన జీడి నెల్లూరులో ఇంటర్మీడియట్ చదువుతున్న 18 సంవత్సరాల ఆడబిడ్డ అదృశ్యం అయిన విషయం తెలిసిందే, ఈ మేరకు తల్లిదండ్రులు, స్దానికులు కలిసి పోలీసులకు ఫిర్యాదు చేసారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఇంత వరకూ ఎటువంటి చర్యలూ చేపట్టలేదన్నారు. విజయనగరరం జిల్లా లోతుగడ్డలో దళిత యువతిపై జరిగిన సామూహిక అత్యాచారం పట్లా ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో యువతులకు రక్షణ లేక పోవడమే కాకుండా ఆడ బిడ్డల అదృష్యం ప్రభుత్వానికి కనిపించడం లేదా అని నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో నమోదవు తున్న అత్యాచారులు, హత్యలపై మహిళా కమీషన్ ఏమి చేస్తుందని ప్రశ్నించారు. అనుమానాస్పద మృతి అంటూ పోలీసులు జరిగిన దురాగత తీవ్రతను తగ్గిచ్చే ప్రయ త్నాలు చేస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేసారు. ఈ రెండు దురా గతాలపై రక్షణశాఖ మంత్రి గాని, మహిళా కమీషన్ గాని నోరు మెదపక పోవడం దారుణం అన్నారు. మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన దిశా చట్టం కూడా అబాసు పాలైందన్నారు. ఈ విషయాలపై కఠినంగా వ్యవహ రించే పోలీసులు కూడా పాలక పక్షంతో చేతులు కలపడం సరైన పద్దతి కాదన్నారు. మహిళా రక్షణ విషయంలో ఏమాత్రం ప్రభుత్వా నికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఇప్పటికైనా సంబందిత అదికారులు స్పందించి జరిగిన రెండు సంఘటనలపై విచారణ చేపట్టి మహిళలకు రక్షణ కల్పించాలని ఆయన డిమాడ్ చేసారు.

## జీపు, ఆటో ఢీ - ఇద్దరు దుర్మరణం



రాజంపేట అర్బన్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త



ఓ జీపు డ్రైవర్ అతివేగం... ఇద్దరు ప్రయాణికులు మరణానికి కారణమైంది. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వారికి శాపమైంది. మరో ఆరుగురు అదృష్టవశాత్తు గాయాలతో గట్టెక్కారు. వివరాల్లోకి వెళితే పెనగలూరుకు చెందిన ఆటో చిట్వేలికి చెందిన జీపు శుక్రవారం సాయంత్రం నారాయణనెల్లూరు వద్ద ఢీకొన్నాయి. పెనగలూరుకు వెళుతున్న ఆటోను అతివేగంగా వచ్చిన ప్రయాణికులతో వస్తున్న జీపు ఢీకొనడంతో పెనగలూరు అరుంధతివాడకు చెందిన పల్లాల రామయ్య(70) అక్కడికక్కడే మరణించాడు. నెల్లూరుజిల్లా కలువాయికి చెందిన మరో వ్యక్తి(40) రోడ్డు ప్రమాదం జరిగినవెంటనే అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. ఈ వ్యక్తిని 108లో రాజంపేటకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కన్ను మూశాడు. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ భువనబోయిన గిరీష్‌కుమార్, పల్లాల వెంగమ్మ, రసూలమ్మ, పెనగలూరి విజయ్‌కుమార్, కొమ్మూరు వెంకటసుబ్బమ్మ, పందికాళ్ల రమణయ్యకు గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే రోడ్డుపై వెళుతున్నవారు ఆటోలో చిక్కుకున్న వారిని వెలికితీసి ఆసుపత్రికి తరలించారు. పెనగలూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి

### - టీడీపీ ఇన్‌ఛార్జి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

రామాపురం, సెప్టెంబరు 29, ప్రభాతవార్త



తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడును వెంటనే విడుదల చేయాలని రాయచోటి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కుమ్మరపల్లె పంచాయతీ సురక వాండ్లపల్లెలో బాబుతో నేను అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం చంద్ర బాబునాయుడును అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ పొడిగింపు చేయడం దురదృష్టకరమని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఎలాంటి అవకతవకలు జరగలేదని కేవలం జగన్‌రెడ్డి పైశాచిక ఆనందం కోసం చంద్రబాబునాయుడుపై కేసులు పెట్టారన్నారు. కనీసం సీఐడీ వారు ఇంత వరకు ఆయనపై ఎలాంటి ఆధారాలు చూపించలేకపోయారని ఆరోపించారు. చంద్రబాబుకు బెయిల్ రావాలని ఆయన శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు. సురకవాండ్లపల్లెలో నిరసన కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జి రామకృష్ణగౌడ్, రామిరెడ్డి, కృష్ణారెడ్డి, రాజారెడ్డి, రాజా, రామనోహర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సుధాకర్‌రెడ్డి, చిన్నకృష్ణ, ఆంజనేయులు, సుబ్బయ్య, జయరారెడ్డి, చెన్నారెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.







ఆరోగ్యశ్రీకి దూరమైన కార్పొరేట్ వైద్యం

2లో


## రూ.37లక్షల నిధులు మసీదులకు మంజూరు: ఎపి మిథున్‌రెడ్డి

వాల్మీకిపురం, సెప్టెంబరు 29 ప్రభాతవార్తః

సదుం మండలం తరువాత వాల్మీకిపురం మండలాన్ని కూడ తన సొంత మండలంగా తన తల్లిగా భావిస్తానని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వాల్మీకిపురం మండలంలోని 9 మసీదులకు ఎంపీ నిధుల నుంచి రూ.37లక్షలు నిధులు మంజూరు చేయించారన్నారు. ఈనిదులతో మసీ దుల అభివద్దిని చేపట్టాలని మసీదు పెద్దలకు ఎంపీ సూచించారు. వాల్మీకిపు రంలో జామియా మసీదుతో పాటు అన్ని మసీదులను సందర్శించిన అనంతరం సయ్యద్ ఖాజాపీర్ మస్తాన్‌వలి దర్గాను సందర్శించారు. ఈసందర్బంగా దర్గాకు పూల చాదర్‌ను సమర్పించి చదివింపులు అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ అభివద్దితో పాటు ప్రజలకు ముఖ్యంగా వైద్య, విద్యం అందించేందుకు వైకాపా ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే జగనన్న సురక్ష ఫ్యామిలీ డాక్టర్ తదితర కార్యక్రమాలతో మరోసారి ప్రభుత్వాదికారులు వైద్య బందం ప్రజల వద్దకు రాబోతుందన్నారు. ప్రజలందరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తదుపరి ముస్లీం మైనారిటీ నాయకులతో సమావేశమై వారి సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మ న్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్, రాష్ట్ర ఖనిజాభివద్ధి శాఖ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, జడ్పీటీసీ సభ్యురాలు నిర్మల, సర్పంచి గంగులమ్మ, ఉప సర్పంచి కేశవరెడ్డి మైనారిటీ నాయకులు అధికారులు తదితరు లు పాల్గొన్నారు.



# రహదారుల భద్రత సామాజిక బాధ్యత



కడప సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

ప్రజల ప్రాణ భద్రత.. మనందరి సామాజిక బాధ్యత అని, ఆ దిశగా జిల్లాలో రహదారుల భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమా దాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు. జనాభాతో పాటు వాహనాల వినియోగం కూడా పెరుగుతున్న నేపథ్యంలో.. రవాణా శాఖ, అనుబంధ శాఖల అధికారులు రహదారుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి.. వాహన ప్రమాదాలను అరికట్టే దిశగా భద్రత చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవలి కాలంలో కడప-కర్నూలు ప్రధాన రహదారిలో చెన్నూరు వద్ద చోటు చేసుకున్న భారీ రోడ్డు ప్రమాదం పలు కుటుంబాల్లో విషాదాన్ని నింపిందని.. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా.. కట్టుదిట్టమైన చర్యలను తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా వున్న మలుపుల వద్ద బ్యారికేడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచా లని పోలీస్ మరియు ఇంజనీరింగ్ అధికారులని ఆదేశించారు. ముఖ్యంగా స్కూల్స్ వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే ప్రతి పెట్రోల్ బ్యాంకులు, కమర్షియల్ కంప్లెక్స్ ల వద్ద సిసి కెమేరా లను ఏర్పాటు చర్యలు తీసుకోవాలని చెప్పారు. బ్లాక్ స్పాట్స్ ను గుర్తించడం, లాంగ్ డ్రైవ్ లో వచ్చే డ్రైవర్లకు అక్కడక్కడా రెస్ట్ ఏరియాలు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాల్లో.. 108 వాహన సేవలు సకాలంలో అందేలా సంబందిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఎన్ఫోర్స్ మెంట్ చర్యలను మరింత కఠినతరం చేయాలన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం.. రోడ్డు భద్రతా నియమాలు, సూచికలు, నినాదాలతో ప్రచురించిన గోడపత్రాలను, హ్యాండ్ బుక్‌లను కలెక్టర్ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమం లో నగర కమీష నర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్, కమిటీ మెంబర్ కన్వీనర్, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మీరా ప్రసాద్, పీఆర్ ఎస్.ఈ శ్రీనివాసులు రెడ్డి, ఆర్ అండ్ బి డిఇ మాధవి, డి.ఎం.హెచ్.ఓ డా. నాగరాజు, రిమ్స్ సూపరింటెండెంట్ డా. రమాదేవి, ఆర్ బి, విద్యుత్ శాఖల ఎస్.ఈలు, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హై వేస్ అధికారులు, ట్రాఫిక్, పోలీసు, రవాణా శాఖ అధికారులు, రోడ్ సేఫ్టీ డి.ఎస్.పి, ఇరాడ్ జిల్లా కోఆర్డినేటర్, రోడ్డు భద్రత ఎన్.జి.ఓ.ల అధ్యక్షులు పాల్గొన్నారు.

## సజావుగా ఉపాధి పనులు : పిడి మద్దిలేటి

పెద్దమండ్యం సెప్టెంబర్ 29 ప్రభాతవార్త



పెద్దమండం మండలం లో 2022-23కు గాను రూ.7.73 కోట్ల పనులకు గాను 17వ విడత చేపట్టిన సామా జిక తనిఖీ బహిరంగ సభ లో 16 పంచాయితీలకు కేవలం రూ.31వేలు మాత్రమే పక్కదారి పట్టినట్లు పిడి మద్దిలేటి తెలిపారు. వారం రోజులుగా సామాజిక తనిఖీ నిర్వహించిన ఎస్సార్పీ నీలకంట బృందం శుక్రవారం బహిరంగ సభలో బట్టబయలు చేశారు. సుమారు 8కోట్ల రూపాయలను సంవత్సర కాలంలో ఉపాది, పంచాయితీరాజ్, హౌసింగ్ పనులకు వెచ్చించడం జరిగిందని అన్నారు. ఈ పనులను సజావుగా నిర్వహించిన ఎపివో మురళి, సిబ్బందిని అభినందించారు. కూలీలకు పనులును సక్రమంగా కల్పించి సకాలంలో బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎపిడి ప్రతాప్, నందకుమార్‌రెడ్డి. అంబుడ్స్ మెన్ శివప్రసాద్, ఎంపిడివో శ్రీధర్, ఎంపిపి పూర్ణ చంద్రికా రమేష్ జడ్పీటీసి పీరమ్మ పాల్గొన్నారు.

## అంగన్ వాడీ వర్కర్లు విధులు సక్రమంగా నిర్వహించాలి

గోపవరం,సెప్టంబర్ 29 ప్రభాతవార్త ;



అంగన్ వాడీ వర్కర్లు విధులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ,సాదికారత,అధికారి శ్రీలక్ష్మ అన్నారు. బద్వేలు మున్సిపాలిటీ పరిదిలో శుక్రవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ ఆయా అంగన్‌వాడీ పరిదిలోని గర్భవతులకు, బాలింతలకు, టిహెచ్‌ఆర్, ఎఫ్‌ఆర్ఎస్ యాప్ ద్వారా సరైన సమయంలో పూర్తి చేయాలన్నారు. గర్భవతుల ఆరోగ్యాన్ని ఏఎన్ఎంలు ఎప్పటి కప్పుదు పరిశీలించాలన్నారు.వారికి రక్తహీనత లాంటి అంశాలను పరిశీలించాలన్నారు.అదే విదంగా ప్రతి నెలా వారి బరువు,వారికి ఇవ్వాల్సి న పోషకహారా విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అంగన్ వాడీ కేద్రంలోని పిల్లల ఆరోగ్యం పట్లా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేద్రాంన్ని శుబ్రంగా ఉంచుకోవాలని, అక్కడ ఉన్న పిల్లల బరువు,ఎత్తు నమోదు చేయాలని,వారికి ఆదార్ ఏర్పాటు చేయాలని,ఆ యా కేద్ర పరిదిలో 11 నుంచి 18 సంవత్సరా వయసు కలిగిన వారి పేర్లను నమోదు చేయాలన్నారు. పోషకాహారాలపై అవగాహనను పెంపోం దించాలన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ సూపర్ వైజర్లు, అంగన్ వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కంటి పరీక్షా వైద్య సేవలను సద్వినియోగపరచుకోవాలి

ఎంఎస్ఓ నాగరాజ

గోపవరం,సెప్టంబర్ 29 ప్రభాతవార్త ;



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో బాగంగా కంటి పరీక్షా వైద్య శిబిరాన్ని సద్వినియోగపరచుకోవాలని మండల ప్రత్యేకాదికారి డాక్టర్ మర్రిపాటి నాగరాజ అన్నారు. ఈ విషయంపై శుక్రవారం బేతాయిపల్లెలో సంబందిత అదికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సరక్ష పథకం గ్రామీణులకు వరం లాంటి దన్నారు. ప్రస్తుతం ఈ గ్రామంలో జరిగే వైద్య శిబిరానికి నిపుణులైన నలుగురు వైద్యులు వస్తూన్నారన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించు కోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయా శాఖల అదికారులు పాల్గొన్నారు.

## పంట నమోదుకు నేడే చివరి అవకాశం

– నల్లబల్లెలో పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన ఏవో

జమ్మలమడుగు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలం లోని నల్లబల్లె గ్రామంలో పంట నమోదు జరిగే కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదు కార్యక్రమానికి నేడే చివరి అవకాశమని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వీఏఏం హరికృష్ణ గ్రామ రైతులు, నైకర్ తదితరులు పాల్గొన్నారు.

## 8 సెంట్రల్ యూనివర్శిటీలు కేటాయించిన కేంద్రం

జమ్మలమడుగు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:

ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా 32 కేంద్ర యూనివర్శిటీలు మంజూరు చేస్తే అందులో ఏకపక్షంగా ఒక్క నవ్యాంధ్ర రాష్ట్రానికి 8 కేంద్ర యూనివర్శిటీలు కేటాయించడం హర్షించదగ్గ విషయమని బీజేపీ ఎస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం బీజేపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రధాని విశ్వకర్మ యోజన కింద రూ.13 వేల కోట్లు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ యువనాయకులు నాగస్వరం యువరాజు షేక్ షరీఫ్, సునీల్ పాల్గొన్నారు.

## 80శాతం సబ్సిడీతో మినుములు పంపిణీ

కమలాపురం, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:



మండలంలోని లేటపల్లె రైతు భరోసా కేంద్రంలో ప్రత్యామ్నాయ పంటల విత్తనాలైన మినుము విత్తనాలను 80 శాతం సబ్సిడీతో పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ వికాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా పంటల సాగు చేయని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటల సాగులో భాగంగా మినుము, విత్తనాలను 80% రాయితీతో పంపిణీ చేశారు.

## ప్రవాసాంధ్రులకు విశేష సేవలందిస్తున్న ఏపీఎన్ఆర్టీఎస్

కడప కార్పొరేషన్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:

ఉక్రెయిన్ రష్యా యుద్ధ సమయంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ సంస్థ ఏపీఎన్ఆర్టీఎస్ సహకారంతో ఆపరేషన్ గంగా ద్వారా సురక్షితంగా రాష్ట్ర 918 విద్యార్థులను స్వగృహానికి చేర్చారు. సుడాన్ దేశంలో ప్రభుత్వానికి ఆర్మీకి ఏర్పడిన అంతర్గత యుద్ధ వాతావరణంలో భయభ్రాంతులకు గురైన రాష్ట్రవాసులు 99 మందిని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, రాష్ట్ర ప్రభుత్వ సంస్థ ఏపీఎన్ఆర్టీఎస్ సహకారంతో ఆపరేషన్ కావేరీలో భాగంగా ఢిల్లీ, బొంబాయి, బెంగళూరు చేరిన రాష్ట్ర వాసులను అక్కడి నుంచి రాష్ట్ర ప్రభుత్వ వీధులతో వారి స్వగృహానికి సురక్షితంగా చేర్పించడం జరిగిందని ఏపీ ఎన్ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలియాస్ బీహెచ్ అన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మార్గదర్శకత్వంలో ఎన్ఆర్టీఎస్ అధ్యక్షులు మేడపాటి వెంకట్ ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రుల సమస్యలను పరిష్కరించడం కోసం ఎన్ఆర్టీఎస్ పని చేస్తుందని కొనియాడారు. యూఏఈ అబుదాబీలో ప్రముఖ పారిశ్రామికవేత్త మైనర్ బాబు ఆధ్వర్యంలో అబుదాబి ఐక్య తెలుగు క్రిస్టియన్ చర్చి సంఘాల పాస్టర్స్ ఏపీ ఎన్ఆర్టీఎస్ అవేర్‌నెస్ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఏపీ ఎన్ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలియాస్ బీహెచ్, ఏపీ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు వినీతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితు ల్లో వివిధ దేశాల్లో ఉన్న తెలుగు వారు పనులు లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో కేంద్ర విదేశాంగ మంత్రి కేంద్ర అధికారులతో పలు దఫాలు సీఎం మాట్లాడి తెలుగు వారిని స్వదేశానికి వచ్చేందుకు వెసులుబాటు కల్పించారన్నారు. విదేశాల నుంచి వచ్చిన 45వేల మందికి ఉచిత క్వారంటైన్‌తో పాటుగా విమానాశ్రయం నుంచి వారి స్వగ్రామాలకు దగ్గర ఉండే క్వారంటైన్ వసతి స్థలాలకు ఉచిత బస్సు ఏర్పాటు, పోషకాహారం కల్పించిన ఘనత సీఎంకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ప్రసన్న సోమిరెడ్డి, సయ్యద్ అక్రం, ఫాదర్లు శశికుమార్, అగ్రిపా రాజు, అబుదాబి ఐక్య తెలుగు క్రిస్టియన్ చర్చి సంఘాల అధ్యక్షులు ఫాదర్ శిశిర కుమార్, ఉపాధ్యక్షులు ఫాదర్ అగ్రిఫా రాజు, ఏపీ ఎన్ఆర్టీఎస్ యూఏఈ రీజనల్ కోఆర్డినేటర్ ప్రసన్న సోమిరెడ్డి, యూఏఈ వైకాపా కన్వీనర్ సయ్యద్ అక్రం, ఏపీఎన్ఆర్టీఎస్ కువైట్ రీజనల్ కోఆర్డినేటర్ షేక్ జాఫర్‌అలీ, సామాజిక సేవకులు జి.రెడ్డయ్యరెడ్డి, సామాజిక కార్యకర్త తరపట్ల మోహన్, సయ్యద్ నాసర్, ఎద్ల ఆనంద్, షేక్ అబ్దుల్లా, అరుణ్ చక్రి, ఫాదర్ ఆశీర్వాదం, సంపత్ పాల్గొన్నారు.

## మొహమ్మద్ ప్రవక్త జీవితం ప్రపంచానికి ఆదర్శనీయం

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:



కడప నగరంలోని రహ్మతుల్లా వీధి లో ఉన్న మిలాదున్ కమిటీ ఆధ్వర్యం లో పవిత్రమైన మిలాదున్ నబీ మహోత్స వాలను పురస్కరించుకొని జల్సా ఏ సిరతున్ నబీ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్ణాటక రాష్ట్రం మైసూర్ కు చెందిన మతగురువు మౌలానీమౌల్వీ సయ్యద్ షేహబాజ్ అలలీ హుసేనీ సాబిరీ, స్పీకర్‌గా ప్రముఖులు మౌలానీ మౌల్వీ మహమ్మద్ షాకీర్ హుసేన్ అష్రఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులుగా మాట్లాడుతూ మొహ మ్మద్ ప్రవక్త జీవితం జీవిత విశేషాల గురించి పలు ఆధ్యాత్మిక సందేశాలు ఇచ్చారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మిలాదున్ నబీ కమిటీ ప్రెసిడెంట్ మాజీ మంత్రి హాజీ మొహమ్మద్ మహ్మదుల్లా, వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ సిరాజుద్దీన్, బుఖారి, సభ్యులు షేక్‌నయాం, పలువురు ముస్లిం ప్రము ఖులు పాల్గొన్నారు.

## చంద్రబాబును విడుదల చేయాలని నిరసన దీక్షలు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు అన్యాయమని ఆయనను వెంటనే విడుదల చేయాలని కడప నగరం లోని పాత శారదా నిలయం హైస్కూలు పక్కన కడప నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జి ఆర్.మాధవిరెడ్డి అన్నారు. దీక్షలోని వారికి మద్దతుగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్‌లు పాల్గొన్నారు.

## వడ్డెర కుల విద్యార్థిని భవిష్యశ్రీకి వడ్డెర సంక్షేమ సంఘం నివాళి

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:

ఇటీవల చిత్తూరు జిల్లాలో హత్యకు గురైన భవ్యశ్రీకి శుక్రవారం కడప నగరంలోని పాత రిమ్స్‌లో ఉన్న బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో వడ్డెర సంఘం నాయకులు, బత్తల లింగమూర్తి, రమణయ్య, చంద్రగిరి నారాయణ, రాయచోటి వెంకట సుబ్బయ్య, తమ్మిశెట్టి వేణుగోపాల్, నంద్యాల సుబ్బరాయుడు భవ్యశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## రక్తదాన పోస్టరు విడుదల




కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:

అక్టోబరు 1వ తేదీ నేషనల్ వాలంటరీ బ్లడ్ డొనేషన్‌డే సందర్భంగా రాయల్ రషీద్ అసోసియేషన్ తయారుచేసిన పోస్టరును శుక్రవారం ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా వారి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క యువత రక్తదానం చేసి రక్తదాతలు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి, మహిళా నాయకురాలు వెంకట సుబ్బమ్మ, పత్తి రాజేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 2023 ఖరీఫ్ పంట నమోదు తప్పనిసరి

వ్యవసాయ అధికారి ప్రసన్న



మైదుకూరు సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

మైదుకూరు మండలంలోని రైతులు 2023 ఖరీఫ్ సీజన్‌లో పంట వేసుకున్న పంట నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరు ఈ కెవైసీ తప్పకుండ చేయించు కోవాలని మండల వ్యవసాయ అధికారి లక్ష్మి ప్రసన్న తెలిపారు. ఈ కెవైసీ చేయించని యడల పంట నమోదు వలన వచ్చే ప్రయో జనాలన్నింటిని కోల్పోవడం జరుగుతుందన్నారు. కొత్తగా పాసుబుక్ తీసుకున్న వారు గ్రామ సచివాలయం లోగాని లేదా మండల వ్యవసాయ కార్యాలయంలో నమోదు చేసుకోవాల్సినదిగా కోరారు,

## ఆలయ నిర్మాణాలతో ప్రజల్లో భక్తి భావం కలుగుతుంది



సంబేపల్లె, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:

ఆలయ నిర్మాణాలు ప్రజల్లో భక్తి భావాన్ని కలిగిస్తాయని సంబేపల్లె మాజీ సర్పంచ్ నాగేశ్వర్ నాయుడు, ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి ట్రస్ట్ ఆర్థిక సహకారంతో సమరత సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సంబేపల్లె మండలం ఇందిరానగర్ కాలనీలో శ్రీ సీతారామ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణంలో పలువురు దాతలు కూడా భాగస్వాములు అయ్యారు. ప్రతి మనిషి భక్తి భావాలను అలవరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ గ్రామ ప్రజలు, తిరుమల తిరుపతి దేవస్థానం సమరసత సేవ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ సీసీ రోడ్ల పనులు ప్రారంభం



వేంపల్లె, సెప్టెంబరు 29, ప్రభాతవార్త

చింతలమడుగుపల్లెలో కొత్తగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలకు సంబంధించి సీసీ రోడ్ల నిర్మాణ పనులను జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ముఖ్యమంత్రి జగన్ పేద ప్రజలకు ఇస్తున్న పక్కాగృహాలు ప్రజలకు వరంలాంటివని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయత్రి, సర్పంచి శ్రీను, కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీటీసీ రహంతుల్లా ఖాన్, కోఆప్షన్ సభ్యుడు హసానయ్య, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## బాకరాపురంలో బాబుతో నేను కరపత్రాలు పంపిణీ



పులివెందుల, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :

పులివెందుల పట్టణంలోని బాకరాపురం ప్రాంతంలో చంద్రబాబు అక్రమ అరెస్టు నిరసనలో భాగంగా పార్టీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి ఆదేశాలతో బాబుతో నేను కరపత్రాలు రాష్ట్ర మైనార్టి సెల్ అధికార ప్రతినిధి మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడుపై ఒక తప్పుడు కేసు బనాయించి తెలుగుదేశం పార్టీని అణచివేయాలనే ఉద్దేశ్యంతో సైకో జగన్ పన్నాగం పన్ని అక్రమ అరెస్టు చేయించారన్నారు. కానీ ప్రజలు మాత్రం ఏ మాత్రం నమ్మలేదన్నారు. ప్రజలు ఎప్పుడూ టీడీపీ వైపే మొగ్గు చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టి సెల్ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్‌బాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం వలి, బాకరాపురం తెదేపా నాయకులు ముల్లా, రహంతుల్లా, అజ్మతుల్లాలు ప్రచారంలో పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తులు వ్యక్తిపై దాడి

వాల్మీకిపురం, సెప్టెంబరు 29 ప్రభాతవార్తః



వ్యక్తిపై గుర్తు తెలియని వ్యక్తులు హత్యాయత్నం చేసిన సంఘటన మండలంలోని చింతపర్తిలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు కథనం మేరకు చింతపర్తి ఆర్ ఎస్ రోడ్డుకు చెందిన రామయ్య కుమారుడు వెంకటరమణ(43)పై గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి పథకం ప్రకారం వెంకటరమణపై దాడిచేసి తీవ్రంగా గాయపరచడంతో బాధితుడు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. అర్ధరాత్రి సమయంలో బాధితుడిని చింతపర్తి లోని తన ఇంటి గేట వద్ద పడేసి వెళ్లిపోయారు. ఇదే సమయంలో బాధితుల కుటుంబం ఇంటి దగ్గర లేకపోవడంతో శుక్రవారం ఉదయం ఈవిషయం కాస్త వెలుగులోకి వచ్చింది. గమనించిన గ్రామస్తులు వాల్మీకిపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం బాధితుడిని మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడికి భార్య హేమలత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈఘటనపై బాధితుడి కుటుంబ సభ్యులు స్థానిక ఎస్సై నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల దర్యాప్తులో ఈఘటనకు సంబంధించిన వివరాలు తెలాల్సి ఉంది.

## ఘనంగా కొల్లం బ్రహ్మానందరెడ్డి వర్ధంతి

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గ రథసారధి కొల్లం బ్రహ్మానందరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని స్థానిక వైసిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, ఎపి టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి, సిడి నాగేంద్ర, అంజిరెడ్డి, రమేష్, నాగేంద్ర, కొప్పల శంకరయ్య, వైఎస్ అన్వర్‌బాషా, కరిముల్లా వైసిపికి చెందిన ప్రముఖులు ఆయన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఏకైక నాయకులు అరుదు అని అదేకోవలో తన తమ్ముడు కొల్లం గంగిరెడ్డి ప్రజాసేవకు అంకితభావంతో పని చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, సుబ్బరామరాజు, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, ఆనాల కవితాచెంగల్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రాజా, గునిశెట్టి రమేష్, వైసిపికి చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గనేష్ నిమజ్జనం

చమర్తి జగన్‌మోహన్‌రాజు తనయుడు లోకేష్ రాజు



సిద్ధవటం సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

మండల కేంద్రమైన సిద్దవటంలో శుక్రవారం గణేష్ నిమజ్జన కార్యక్రమం సంద ర్భంగా గ్రామంలో వినాయ కుని ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చమర్తి జగన్మో హన్ రాజు కుమారుడు లోకేష్ రాజు హాజరు కావడంతో గ్రామంలోని యువత ఆయనకు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా టిడిపి యువ నాయకుడు చమర్తి లోకేష్ రాజు మాట్లాడుతూ గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తులు అందరితో సంతోషంగా కలిసి పండుగను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలుగుదేశం పార్టీ తరఫున తనకి ఇచ్చిన గౌరవాన్ని ఏనాడు మర్చిపోలేను అన్నారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు భవనాసి పవన్ కుమార్ టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## బిజెపి నూతన కమిటీ ఎన్నిక



మైదుకూరు సెప్టెంబర్ 29, ప్రభాతవార్త

మండల ప్రవాస్ యోజనలో భాగంగా శుక్రవారం మైదుకూరు రూరల్ మండలంలోని ప్రాంతాలలో భారతీయ జనతా పార్టీ ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది ,తదుపరి వనిపెంటలో మండల ప్రవాస్ యోజన భాగంగా మండల కమిటీ మీటింగ్ జరిపి మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది, ఈ కమిటీలో మండలంలోని కొన్ని గ్రామాల నుండి కమిటీ మెంబర్లను ఏన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మైదుకూరు నియోజకవర్గం కన్వీనర్ మాచనూరు సుబ్బ రాయుడు, మైదుకూరు రూరల్ మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రమణ, బీరమల్లు శంకర్, పార్టీ కమిటీ సభ్యులు టి. రామసుబ్బారెడ్డి కేశాపురం, ఎల్. బాలపుల్లారెడ్డి లెక్కలవారిపల్లి, కే.రాజా ఆదిరెడ్డిపల్లి, ఏ.చిన్న కొండారెడ్డి లెక్కలవారిపల్లి, ఏ. మహేశ్వర్ రెడ్డి జీవి సత్రం, ఎన్.లోకేష్ నాయు డు వనిపెంట, ఏ.సుధాకర్ రెడ్డి డాంఖాన్‌పల్లి, శంకర్ ముసల్ నాయనపల్లి, బి.చిన్న వనిపెంట కాలనీ, మాచనూరు సుబ్బయ్య వనిపెంట, ఏ.వి రమణ విశ్వనాథ పురం, ఓబులేష్ బసాపురం, ఏ.నరసింహులు జంగంపల్లి, కొండ రామ్మోహన్ ముదిరెడ్డిపల్లి కే రవీంద్ర ప్రకాష్‌నగర్ బి సుబ్బరాయుడు టి.కొత్తపల్లి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## ఆరోగ్యశ్రీకి దూరమైన కార్పొరేట్ వైద్యం

– బీటెక్ రవి తనయుడు రామిరెడ్డి




పులివెందుల, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :

రాష్ట్రంలో ఆరోగ్యశ్రీకి కార్పొరేట్ వైద్యం దూరమైందని మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి(బీటెక్ రవి) తనయుడు డాక్టర్ మారెడ్డి రామిరెడ్డి అన్నారు. నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి తనయుడు రామిరెడ్డి ఆధ్వర్యంలో పులివెందులలోని తెదేపా కార్యాలయం వద్ద శుక్రవారం నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి నాయకులు వచ్చి రిలే దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బీటెక్ రవి తనయుడు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో వైద్య ఖర్చు రూ.1000కంటే ఎక్కువ అయ్యే ప్రతి జబ్బుకు చికిత్సను ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ వైద్యం అందిస్తామని చెప్పారని, అలాగే పక్క రాష్ట్రాలైన హైదరాబాదు, చెన్నై, బెంగళూరులలో ఉండే కార్పొరేట్ ఆసుపత్రులలో మన ఆరోగ్యశ్రీ పథకం ద్వారా చికిత్స పొందవచ్చని చెప్పారన్నారు. ఇప్పుడు చూస్తే మన ఆరోగ్యశ్రీ కార్డులను చూస్తూనే బయటకు పంపుతున్నారని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి చెపే ్పది ఒకటి.. చేసేది మరొకటి అన్నారు. చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ ఓర్వలేకనే కక్ష సాధింపులో భాగంగా ఆయనపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేశారన్నారు. వచ్చే ఎన్నికలలో తప్పకుండా టీడీపీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు రామగంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఓబుళరెడ్డి యాదవ్, నాగభూషణంరెడ్డి, ఎస్.పి.జయచంద్రారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, యేసు, మైనార్టి నాయకులు మహబూబ్ బాషా, అన్ని మండలాల కన్వీనర్లు, సీనియర్ నాయకులు సిద్దారెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, లింగాల మండల కన్వీనరు విశ్వనాథరెడ్డి, సింహాద్రిపురం మండలం సీనియర్ నాయకులు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, పార్లమెంటరీ కార్యదర్శి బొజ్జా మైసూరారెడ్డి, వేంపల్లె మండల నాయకుడు ఏమిరెడ్డి, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ తూగుట్ల మధుసూధన్‌రెడ్డి, తూగుట్ల రాఘవరెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, అన్ని మండలాల కన్వీనర్లు, పట్టణ అధ్యక్షుడు కొరియర్ ప్రసాద్‌రెడ్డి, జిల్లా తెదేపా కార్యదర్శి నల్లగారి భాస్కర్‌రెడ్డి, ఖాసిం, రవి, దేవి, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ సిపిఐ నాయకులు మణి

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్ఎస్ రోడ్డులో గురువారం సాయంత్రం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో సిపిఐ నాయకులు పండుగోల మణి, రాధాకృష్ణలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సందర్భంగా సాయంత్రం సిపిఐ ఆఫీసు నుంచి ప్రధాన రహదారికి వస్తున్న సందర్భంలో రోడ్డుపై విపరీతంగా ఇసుక ఉండడంతో ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి ఈ ప్రమాదం జరిగినట్లు పండుగోల మణి తెలిపారు. వాహనం నడుపుతున్న పండుగోల మణికి పంటి వద్ద గాయం కావడంతో రాధాకృష్ణకు కాళ్లకు గాయాలైనట్లు పండుగోల మణి తెలిపారు. ఇప్పటికైనా పంచాయతి అధికారులు రోడ్డుపై ఉన్న ఇసుకను తొలగించాలని కామ్రేడ్‌లు శానిటరి ఇన్‌స్పెక్టర్ నౌషద్‌అలీకి వినతిపత్రాన్ని అందజేశారు.

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి: సిఐటియు

పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 29ప్రభాతవార్త:

పోరుమామిళ్ళలోని అంబేద్కర్ సర్కిల్ నుండి శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో పోలీసుస్టేషన్ వరకు ఆటో డ్రైవర్ల ర్యాలీ జరిగింది. ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.భైరవ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ పోరు మామిళ్ళ టౌన్ పరిధిలో, మండల పరిధిలోని ఆటోలు దాదాపు 500 ఆటోలు ఉన్నాయని ఈ ఆటో కార్మికులు ప్రజలకు వారధిగా, అనుసంధానంగా ఉనా ్నరని, చిన్న పనికి, పెద్ద పనికి ఆటో కార్మికులే ఆదర్శంగా ప్రజలకు దగ్గరగా ఉంటారని, ఈ ఆటోకార్మిక వర్గానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్ నాయకులు, సభ్యులు, సిఐటియు మండల నాయకులు రత్నం , రవిలు

# బాల్య వివాహాలు చేస్తే రెండేళ్ళు జైలుశిక్ష

**సిడిపిఓ సుజాత**

మదనపల్లె, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :



బాల్య వివాహాలను ప్రోత్సహించిన వారికి, పెళ్లిచేసిన పురోహితులకు రెండేళ్ళు జైలు, లక్ష రుపాయల జరిమానా ఉంటుందని సిడిపిఓ సుజాత తెలిపారు. మదనపల్లె ఐసిడిఎస్ పరిధిలోని బసినికొండ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు బాల్యవివాహాల గురించి పిల్లలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్యవివాహం ఏ రూపంలో జరిగిని సహించేది లేదన్నారు. ఆడపిల్లలకు 18ఏళ్ళు నిండేవరకు వివాహం చేయడం చట్టరిత్యా నేరమన్నారు. 2006లో బాల్యవివాహం నిషేద చట్టం వచ్చిందని, బాల్యవివాహాలకు పాల్పడితే పోక్సో చట్టం అమలు చేయడం జరుగుతుందన్నారు. బాల్యవివాహాల గురించి సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రుల బాల్య వివాహాల గురించి అవగాహన పొందాలన్నారు. చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1098కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభాకర్‌రెడ్డి, సూపర్‌వైజర్ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య కళాశాలలో రక్తదాన శిబిరం

మదనపల్లె, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :



పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు విద్యార్థులకు రక్తదానం ఆవశ్యకత, సేవాభావ ప్రాణాప్రాయ స్థితిలో ఉన్నవారిని కాపాడడం వంటి అంశాల గురించి వివరించారు. కళాశాలలో 80మంది విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. దీపా బ్లడ్‌బ్యాంకు రాయచోటి వైద్యసిబ్బంది రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులను, అధ్యాపకులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి అభినందించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి వై.అరుణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని వివరించారు.

# మోకాళ్ళపై నిలబడి టిడిపి నాయకులు నిరసనలు

**16వ రోజుకు చేరిన రిలేనిరాహారదీక్షలు**



మదనపల్లె, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసిస్తూ బాబుతో మేముసైతం రిలేనిరాహారదీక్షల్లో భాగంగా టిడిపి నాయకులు మోకాళ్ళపై నిలబడి నిరసనలు వ్యక్తం చేశారు. పట్టణ సమీపంలోని అన్నమయ్య సర్కిల్‌లో చేపడుతున్న రిలేనిరాహారదీక్షలు శుక్రవారం 16వ రోజులకు చేరింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ రాజకీయంగా చంద్రబాబునాయుడును ఎదుర్కోలేకనే కక్షసాధింపుతో అక్రమ అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి రోజులు దగ్గర పడుతున్నాయని తెలిపారు. స్కిల్ డెవలప్‌మెంటులో అవినీతి జరిగిందనేది వైసిపి అసత్య ప్రచారం చేస్తోందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు బుద్ది చెబుతారన్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు, మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మెన్ భవానిప్రసాద్, నాయకులు నీలకంఠ, మోడెం సిద్దప్ప, చిన్నబాబు, రామక్రిష్ణ, యశ్వీరాజ్, ఎస్.ఎం.రఫి, మేకల రెడ్డిశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

# నేడు మదనపల్లెలో ఎంపి మిథున్‌రెడ్డి పర్యటన

మదనపల్లె, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :

రాజంపేట ఎంపి, లోకసభ పక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి శనివారం మదనపల్లెలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఓ ప్రకటనలో తెలిపారు. మద్యాహ్నం రెండు గంటలకు నీరగట్టువారిపల్లె మాయాబజార్ నందుగల వివేకానంద స్కూల్ నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపి పాల్గొంటారన్నారు. అదే విధంగా మద్యాహ్నం 3గంటలకు పుంగనూరు రోడ్డు కేఎంఆర్ పంక్షన్‌హాలు నందు మున్సిపల్ కార్మికులకు ఇంటిస్థలాల పట్టాలు పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి నాయకులు, అనుబంధ సంఘాల కన్వీనర్లు, గృహసారధులు, కార్యకర్తలు విచ్చేయాలని కోరారు.

# రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షునికి బెయిల్ మంజూరు

మదనపల్లె, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త:

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గతనెల రాయలసీమ ప్రాజెక్టుల సందర్శనార్థం అంగళ్ళుకు విచ్చేసినపుడు చోటు చేసుకొన్న అల్లర్ల కేసులో పలువురి టిడిపి నాయకులపై కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఉన్న తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబుకు శుక్రవారం హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దీంతోపాటు మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డికి కూడా బెయిల్ మంజూరు చేసినట్లు తెలిపారు.

# సమావేశానికి అధికారులు డుమ్మాపై ప్రజాసంఘాలు ఫైర్

**మెమో జారీచేయాలంటూ నాయకులు డిమాండ్**



మదనపల్లె, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :

విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సమావేశానికి అధికశాతంలో అధికారులు గైర్హాజరు కావడంపై ప్రజాసంఘాల నాయకులు ఫైర్ అయ్యారు. శుక్రవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్డీఓ ఎంఎస్.మురళి అధ్యక్షతన డివిజన్‌స్థాయి విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డివిజన్ స్థాయిలోని 11మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, ఎస్ఐలు, వివిధశాఖల అధికారులు సుమారు 60మంది వరకు హాజరు కావాల్సి ఉంది. కేవలం 20మంది అధికారులు మాత్రమే హాజరు కావడం పట్ల ప్రజాసంఘాల నాయకులు అసంతృప్తి వ్యక్తం చేసి గైర్హాజరు అయిన వారిపై మెమోలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాస్ వ్యవస్థాపకులు పిటిఎం శివప్రసాద్ మాట్లాడుతూ బైపాస్‌రోడ్డులోని రాయల్‌పర్నిచర్స్‌దుకాణం వద్ద అక్రమంగా షెడ్‌డ్యామ్‌ను పూడ్చివేసి వెంచర్లు వేశారని, మండల స్థాయిలో విజిలెన్స్ మానటరింగ్ కమిటీ నిర్వహించకపోవడం వల్ల ఎస్‌సి, ఎస్‌టిల వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గతంలో జరిగిన సమావేశంలో చర్చించిన అంశాలు కూడా ఇంతవరకు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఎస్‌సి, ఎస్‌టిలకు న్యాయం జరగక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆర్డీఓ ఎంఎస్.మురళి మాట్లాడుతూ వచ్చే సమావేశం నాటికి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పిలు కేశప్ప, సుధాకర్, నాయకులు చిన్నప్ప, దివాకర్, డిఎల్‌డిఓ లక్ష్మపతి, అధికారులు పాల్గొన్నారు.

# లాభాల గంగమ్మకు కుంభాభిషేకం

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :



మదనపల్లె రూరల్ మండలం కొత్తపల్లె పంచాయితీలోని లాభాల గంగమ్మ ఆలయంలో శుక్రవారం కుంభాభిషేకం నిర్వహించారు. ప్రతి ఏడాది జరిగే ఈ మహాకుంభాబిషేకంలో భాగంగా అమ్మవారిని జలసమాధిలో ఉంచుతారు. మూడు రోజుల అనంతరం బయటకు తీసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కార్యక్రమంలో ట్రస్టు ఛైర్మెన్ రాటకొంట బాబురెడ్డి, రాటకొండ గురుప్రసాద్, సిద్దారెడ్డి, బద్రీనాథ్, విశ్వనాథ్‌రెడ్డి, నాగిరెడ్డి గ్రామస్థులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో పురిటిబిడ్డ మృతి

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :

మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో శుక్రవారం పురిటిబిడ్డ మృతి చెందింది. మదనపల్లె మండలం మాలేపాడు పంచాయతీ దేవళంపల్లెకు చెందిన నరసింహులు భార్య జానకమ్మ గురువారం పురిటినొప్పులతో భాదపడుతూ జిల్లా ఆసుపత్రిలో చేరింది. ఈ క్రమంలో వైద్యులు కాన్పుచేసి ఆడబిడ్డ జన్మించింది. మరుసటిరోజు శుక్రవారం బిడ్డ మృతి చెందింది. వైద్యులు నిర్లక్ష్యంతో బిడ్డ మృతి చెందిందని జానకమ్మ కుటుంబసభ్యులు ఆరోపించారు. బిడ్డ మృతికి కారకులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలంటూ ఆర్ఎంఓ ప్రసాద్‌రాజును కలసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మృతి చెందిన బిడ్డను ఇంటికి తీసుకెళ్లారు. బిడ్డ మృతిపై విచారణ చేస్తున్నట్లు డాక్టర్ ప్రసాద్‌రాజు తెలిపారు.

# మాదిగల విశ్వరూప పాదయాత్రకు తరలిన నాయకులు

రామసముద్రం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :



మాదగలను మోసం చేస్తూ మాదిగల చిరకాల ఆకాంక్ష ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్దత కల్పించకుండా మాదిగలను నయవంచన చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కదిలించడానికి విశ్వరూపా పాదయాత్రకు తరలి వెళ్లారు. కడపలోని టిటిడి కళ్యాణ మండపం నందు జరనిగే ఈ కార్యక్రమానికి మండల నాయకులు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమానికి వై.రవీంద్రబాబు ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్ళారు. మండల ఎంఎస్‌సి కొండప్ప, గంగాధర్, సుధాకర్, విశ్వనాథ్, మమ్మి, గంగాధర్, నారాయణ, లక్ష్మీపతి, మంజు, రామచంద్ర, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జనార్ధనస్వామి ఆలయానికి వితరణ

రామసముద్రం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :

రామసముద్రం మండల కేంద్రంలోని లక్ష్మీ జనార్ధనస్వామి ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థంగా రేకులషెడ్ నిర్మాణానికి రూ.5లక్షలు వితరణ భాతర చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్రాయదవ్ చేశారు. ఆలయ ధర్మకర్తల మేరకు షెడ్డు నిర్మాణానికి హామి ఇచ్చారు. ఇందులో భాగంగానే రూ.5లక్షల నగదును అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపతి, నాగరాజు, చెంగారెడ్డి, బండ్ల జనార్ధన్, స్టూడియో శీన, బేకరి జనార్ధన్, పుంగనూరు సాంబ, నరసాపురం మునిరాజు తదితరులు పాల్గొన్నారు.

# నాభూమి నాదేశం



రామసముద్రం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :

మండలంలోని అరికల మానేవారిపల్లె, మాలేనత్తంలో మహాత్మగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద శుక్రవారం సచివయాలంలో నాభూమి, నాదేశం, నేతల్లికి నమస్కారం, వీరులకు వందనం కార్యక్రమాన్ని ఎంపిడిఓ నారాయణస్వామి, ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరణ చేశారు. ఎంపిడిఓ నారాయణస్వామి మాట్లాడుతూ పర్యావరణంతో పాటు దేశం కోసం అమరులైన వీరులకు అలాగే మానవ మనుగడకు జీవనధారమైన నేతల్లిని నమస్కరించుకుంటూ అన్ని విదాలుగా దేశాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా 100మొక్కలు నాటే విదంగా చర్యలు తీసుకొంటామని ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బాలప్ప, కొందూరు శ్రీనాథ్‌రెడ్డి, లక్ష్మిదేవి, ఎంపిటిసి రమణారెడ్డి, పంచాయితీ ఈఓఆర్‌డి సుధాకర్ రెడ్డి, ఎంఈఓ హేమలత, హౌసింగ్ ఏఈ గణేష్, వాలంటీర్లు పాల్గొన్నారు.

# మసీదు గోడ కూలి రూ.5లక్షలు ఆస్తి నష్టం

తంబళ్లపల్లె, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంద్రం సిద్ధారెడ్డిగారిపల్లెలోని మసీదు వెనక వైపున గల గోడ భారీ వర్షానికి కుప్పకూలి సుమారు రూ.5లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు మసీదు పెద్దలు తెలిపారు. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మసీదు వెనక భాగం గల గోడ శుక్రవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో కుప్పకూలింది. అయితే ఆ సమయంలో ఆ పరిసరాల్లో ఎవరూ లేకపోవడంతో ఎవరికి ఎలాంటి ఆపద జరగలేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి మసీదు గోడ నిర్మాణానికి ఆర్థిక సాయంతో ఆదుకోవాలని మసీదు పెద్దలు ట్రాక్టరు మస్తాన్ బాదుల్లా, హజరత్, బాబ్‌జాన్, డా.మున్నా, రెడ్డిబాషా, ముస్లిం సోదరులు కోరుతున్నారు.

# ప్రియుడి ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :



ప్రియురాలి మరణాన్ని జీర్ణించుకోలేక మనస్థాపం చెందిన ఓ ప్రియుడు బ్లేడుతో గొంతు కోసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. కర్ణాటక రాష్ట్రం సునకల్లు సమీపంలోని అటవీప్రాంతంలో ఇటీవల హర్షిత అనే యువతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విషయం తెలిసిందే. పీలేరుకు చెందిన హర్షిత బంధువులు కలికిరి మండలం వాడవాండ్లపల్లెకు చెందిన హేమత్‌లు కొద్దిరోజులుగా ప్రేమించుకొంటున్న విషయం తెలిసిందే. వీరి మధ్య విబేదాలు రావడంతో హర్షిత ఆత్మహత్య చేసుకొంది. ఈ మేరకు కర్నాటక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రియురాలి మరణాన్ని జీర్ణించుకోలేని ప్రియుడు సెల్‌పోన్ వీడియోలో గొంతుకోసుకొని లైవ్‌లో ఆత్మహత్యకు యత్నించాడు. సమాచారం అందుకొన్న స్నేహితులు సంఘటనా స్థలానికి చేరుకొని హేమంత్‌ను 108లో జిల్లా ఆసుపత్రికి లరించారు. అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం అందించడంతో భాదితుడు కొలుకుంటున్నాడు. ఈ మేరకు విచారిస్తున్నట్లు కర్నాటక పోలీసులు తెలిపారు.

# జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం చేయండి

తంబళ్లపల్లె, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గంలో శనివారం నుంచి ప్రారంభమయ్యే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైద్యసిబ్బంది, అధికార యంత్రాంగం విజయవంతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా ఈ ప్రకటన విడుదల చేశారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని 6 మండలాలలో సీఎం జగన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా జీవించాలని ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత మనదే అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అత్యాధునిక వైద్య పరీక్షలు నిర్వహణతో పాటు వైద్య నిపుణులతో కార్పొరేట్ స్థాయి వైద్యం ఉచితంగా మందులు పంపిణీతో ప్రజలకు ఎలాంటి వ్యాధికైనా పైసా ఖర్చు లేకుండా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడానికి ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి అధికార యంత్రాంగంతో పాటు ప్రజా ప్రతినిధులు సైతం తమ వంతు పూర్తి సహకారం అందించి ప్రజా సేవలో పాలుపంచుకోవాలని కోరారు.

# వైసీపీ తీర్థం పుచ్చుకోనున్న జేపీసీ నాయకుడు హనీఫ్

కలికిరి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:

కలికిరి మండల కేంద్రంలో శనివారం జరగనున్న కార్యక్రమంలో కలికిరి మండలం జేపీసీ అధ్యక్షుడు ఎం.ఐ.హనీఫ్ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. ఈ సందర్భంగా తన అనుచర వర్గాన్ని సిద్ధం చేసుకున్నారు. కలికిరి శ్రీఎల్లమ్మ దేవత ఆలయం ప్రాంగణంలో పెద్ద సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శనివారం ఎంపీ, ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా హనీఫ్ వైసీపీ తీర్థం పుచ్చుకున్న అనంతరం భారీ ర్యాలీ జరపనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వాయల్పాడులో ఎమ్మెల్యే చింతల స్వగృహంలో హనీఫ్ ఎమ్మెల్యే, ఎంపీ మిథున్‌రెడ్డిలను కలిశారు. వైసీపలో హనీఫ్ చేరికతో కలికిరి మండలంలో వైఎస్ఆర్‌సీపీకి మరింత బలం పెరగనుంది.

# చంద్రబాబు జైల్లో గడపడం బాధాకరం

వాల్మీకిపురం, సెప్టెంబరు 29 ప్రభాతవార్తః



అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంకు చెందిన వేణుగోపాల్ చౌదరి సెప్టెంబరు 20న కళ్యాణదుర్గంలోని తెదేపా కార్యాలయం నుంచి తిరుమలకు పాదయాత్రను ప్రారంభించారు. ఈపాదయాత్రను నియోజకవర్గ ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు జెండా ఊపి ప్రారంభించారు. పాదయాత్ర ఈనెల 29 శుక్రవారం నాటికి వాల్మీకిపుంకు చేరుకుంది. ఈసందర్భంగా వేణుగోపాల్ చౌదరి మాట్లాడుతూ అన్యాయంగా అక్రమంగా రాజకీయ కక్షలతో చంద్రబాబు నాయుడుపై కేసులు నమోదు చేసి రిమాండుకు పంపారన్నారు. ఏడు పదులు పై చిలుకు వయసుతో చంద్రబాబు జైల్లో గడపడం బాధాకరమని ఆయనకు త్వరగా బెయిల్ రావడంతో పాటు ఆరోగ్యంగా బాగుండాలని ఆకాంక్షిస్తూ తిరుమల పాదయాత్ర చేపట్టానన్నారు.

# పంపిణీకి సిద్దంగా ఉన్న ఇంటి పట్టాలు

పీలేరు, సెప్టెంబరు 29 ప్రభాతవార్తః



మండలంలో నాలుగో విడత ఇంటి పట్టాలను పంపిణీకి సిద్దం చేసినట్లు తహశీల్దారు ధనుంజయులు తెలిపారు. శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో డిప్ ద్వారా 70 మందికి ఇంటి స్థలాల కేటాయింపుకు ఏర్పాట్లు చేశారు. ఈసందర్భంగా కార్యాలయానికి వచ్చిన సుమారు 30 మంది లబ్దిదారుల చేత తహశీల్దారు డిప్ తీయించి ఇంటి స్థలాల నెంబర్లును కేటాయించారు. ఈసందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో అర్హులైన లబ్దిదారులకు కేటాయించడం కోసం 1505 ఇంటి పట్టాల ఫైల్స్ సిద్దం చేసి ఉంచామన్నారు. ఇందులో పీలేరు పట్టణ శివారులోని ఏపీఐఐసీ లేఅవుట్‌లో నాలుగోవిడతగా లబ్దిదారులకు ఇవ్వడానికి ఇంటి పట్టాలు కూడా ఉన్నాయని తెలియజేశారు. పట్టాల ముద్రణ సమయంలో తప్పిపోయిన 256పట్టాలను ముద్రించడానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ చాణక్య వీఆర్వోలు శిల్ప, కవిత, ఎర్రయ్య, రమణ పాల్గొన్నారు.

# నేడు పూలికుంటలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

గాలివీడు, సెప్టెంబర్ 29(ప్రభాతవార్త):

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మండలంలోని పూలికుంట గ్రామ పంచాయతీలో నేడు శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శేఖర్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దీర్ఘకాలిక వ్యాధులు స్వల్పకాలిక వ్యాధులు, అన్ని వ్యాధులకు సంబంధించిన నలుగురు ప్రత్యేక వైద్యనిపుణులతో పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్యసేవలు నిర్వహించబడునని తెలిపారు. పూలికుంట గ్రామ సచివాలయం పరిధిలోని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సమతుల్యత ఆహారంతో చక్కటి ఆరోగ్యం



వేంపల్లె, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :

సమతుల్యత ఆహారంతోనే చక్కటి ఆరోగ్యం ఉంటుందని జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్‌రెడ్డి సూచించారు. శుక్రవారం వేంపల్లె ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సీడీపీవో సునీత ఆధ్వర్యంలో పోషకాహార మాసోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టరు చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రిలు హాజరై గర్భిణీ స్త్రీలకు పసుపు, కుంకుమ, అక్షింతలు చల్లి ఆశీర్వదించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆరోగ్య, ఆహార పరమైన అనేక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహార పదార్థాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే మహిళల్లో ఉండే రక్తహీనతను నివారించేందుకు అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులకు పోషకాహారం పట్ల అవగాహన కల్పించి తోడ్పాటు అందించాలని సూచించారు. ప్రత్యేకాధికారి రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే పౌష్టికాహార రేషన్‌ను కుటుంబ సభ్యులు కాకుండా గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా తినాలని తెలిపారు. అంతేకాకుండా సీడీపీవో సునీత మాట్లాడుతూ 18ఏళ్లలోపు వివాహం జరిపితే బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం రెండేళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధించడం జరుగుతుందన్నారు. పిల్లల భవిష్యత్తును నష్టపరచకుండా తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించి మంచి ప్రయోజకులను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజరు నాగరత్న, స్వర్ణలత, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెదేపా శ్రేణులకు హైకోర్టులో ఊరట

పీలేరు, సెప్టెంబరు 29 ప్రభాతవార్తః

పీలేరు ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని తెదేపా అధినేత చంద్రబాబునాయుడు సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం, యుద్ధభేరి పేరిట కార్యక్రమం చేపట్టిన క్రమంలో తంభళ్లపల్లె నియోజకవర్గంలో జరిగిన అల్లర్ల ఘటనలో అజ్ఞాతంలో ఉండి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి హైకోర్టు పీలేరు నియోజకవర్గంకు చెందిన తెదేపా శ్రేణులకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి చొరవతో అక్టోబరు 5వ తేదీ వరకు అరెస్టు చేయకూడదని తెలిపింది. తెదేపా శ్రేణులకు కాస్త ఊరట లభించిందన్నారు.

# జల వనరుల సంరక్షణతోనే భావితరాలకు భవిష్యత్తు

వాల్మీకిపురం, సెప్టెంబరు 29 ప్రభాతవార్తః



జల వనరుల సంరక్షణతోనే భావితరాలకు భవిష్యత్తు ఉంటుందని ప్రిన్సిపాల్ కష్ణమూర్తి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ డిగ్రీకళాశాల ఆవరణలో అన్నమయ్య జిల్లా ఉన్నత విద్యాశాఖ జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో శుక్రవారం నీటి వనరుల నిర్వహణ అన్న అంశంపై వకత్వపు పోటీలను నిర్వహించారు. ఈపోటీలకు అన్నమయ్య జిల్లాలోని అన్ని డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులు హాజరైపోటీల్లో పాల్గొన్నారు. ఈపోటీల్లో మదనపల్లె ఉమెన్సు డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు హాజరై పోటీల్లో పాల్గొన్నారు. ఈపోటీల్లో మదనపల్లె ఉమెన్సు డిగ్రీ కళాశాలకు చెందిన అనితకు ప్రథమ బహుమతిని కైవసం చేసుకోగా, ఇదే కళాశాలకు చెందిన మహిర్ ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది. రాయచోటికి చెందిన అలాయా తృతీయ బహుమతి కైవసం చేసకుంది. గెలుపొందిన విజేతలకు పీలేరు, వాల్మీకిపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ సుధాకర్‌రెడ్డి, కష్ణమూర్తిలు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులను ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ నీటి వనరుల సంరక్షణ ఆవశ్యకత గురించి వివరించారు. భావితరాలకు కూడా జలవనరులు కేంద్రం నోడల్ కోఆర్డినేటర్ శ్రీనివాసులురెడ్డి, డీఆర్‌సీ కోఆర్డినేటర్ విజయలక్ష్మీ అధ్యాపకులు రేణుక, పెద్దరాజు, రాఘవరెడ్డి, సుదర్శన్, జ్యోతి, సుబ్రహ్మణ్యం, ప్రవీణ్, నిజాముద్దీన్, సబీనా, నిర్మల, హరి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# భవ్యశ్రీని అత్యాచారం చేసి హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

కేవి.పల్లె, సెప్టెంబరు 29 ప్రభాతవార్తః



మండలంలో భవ్యశ్రీ హత్యను ఖండిస్తూ ఏపీ ఎమ్మార్పీయస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు దొడ్డి సురేష్ దళిత సీనియర్ నాయకులు ముల్లంగి చంద్రయ్య మాట్లాడుతూ ఈరాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు రక్షణ కరువైందని అన్నారు. ఒక బీసీ విద్యార్థి పట్ల అతికిరాతకంగా హత్యచేసి చంపటం చాలా బాధాకర విషయం అధికార పార్టీఈ నాయకులు స్పందించకపోవడం చాలాబాధాకరమని ఈసందర్భంగా మంత్రి రోజా ఈ రాష్ట్రంలో మహిళలకు ఏ అన్యాయం జరిగినా బుల్లెట్ కన్నా జగనన్న ముందు ఉంటారని మీడియా ముందు తెలిపిన రోజా ఇప్పుడు ఒక బీసీ మహిళ విద్యార్థిని భవ్యశ్రీని అతి దారుణంగా చంపిన తోటి విద్యార్థులను కఠినంగా శిక్షించాలని మేము డిమాండు చేస్తున్నాం రోజా గారు దీనిపై స్పందించి భవ్య శ్రీ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండు చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, ఎర్రయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలకు సత్వర పరిష్కారమే మండల స్థాయి స్పందన

**– జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్**

చిన్నమండెం, సెప్టెంబర్ 29ప్రభాతవార్త:



స్థానిక సమస్యలకు సత్వరమే పరిష్కారమే మండల స్థాయి జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం అని జిల్లా కలెక్టర్ గిరిషా పిఎస్ తెలిపారు. శుక్రవారం ఉదయం చిన్నమండెం ఏఆర్ కళ్యాణ మండప ఆవరణంలో జిల్లా కలెక్టర్ గిరిషా పిఎస్ అధ్యక్షతన మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వఇంచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాల ద్వారా ఇప్పటికే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం లబ్ది అందిస్తోందన్నారు. గ్రామ స్థాయిలో చిన్న చిన్న అంశాలు ఏవైనా జిల్లా అధికారుల దృష్టికి రానివి జిల్లా కేంద్రానికి రాలేని వారి కొరకు మండల స్థాయిలోని జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో మొత్తం 97 దరఖాస్తులు అందాయని, వాటిని సంబంధిత అధికారులు పరిశీలించి ప్రజల సంతృప్తి చెందేలా కాల పరిమితిలోపు నాణ్యతగా పరిష్కారం చూపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో సత్యనారాయణ, రాయచోటి ఆర్డీవో రంగస్వామి, తహశీల్దార్ శ్రీనివాసులు నాయక్, ఎంపిడివో సురేష్ బాబు, చిన్నమండెం సర్పంచ్ అమీరాభి, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు

కొండాపురం, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :

కొండాపురం మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. అక్టోబరు 2న బెడుదూరు, 3న దత్తాపురం, 4న పొట్టిపాడు, 5న ఎస్.కొత్తపల్లె, 6న ఏటూరు, 7న ఎర్రగుడి, 10న ఎస్.తిమ్మాపురం, 11న టి.కొండూరు, 12న ఓబన్నపేట, 13న సుగుమంచిపల్లె, 17న బెడుదూరు, 18న తాళ్లప్రొద్దుటూరు, 19న బురుజుపల్లె, 20న కె.వెంకటాపురం, 21న కొండాపురం ఆసుపత్రి, 25న లావనూరు, 27న కొండాపురం ఆసుపత్రిలో క్యాంపులు నిర్వహిస్తారని ఆయన చెప్పారు.

# నా భూమి నా మట్టి నా అభిమానం

**అమరవీరులకు అందిస్తున్న అమృత కలశం**




ఓబులవారిపల్లె, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నా భూమి నా మట్టి నా అభిమానం అనే కార్యక్రమాన్ని ఎంపీపీ చీర్ల నాగమ్మ, ఏపీ టూరిజం డైరెక్టర్ కొత్తలూరు సాయికిశోర్‌రెడ్డి, ఎంపీడీవో విజయారావులు శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలాల్లో ఉన్న మట్టిని సేకరించి అమృత కలశం తయారు చేసి ఢిల్లీకి పంపి భారతదేశం కోసం పోరాడి అమరులైన వీర జవాన్ల కోసం భారత వీరులు కోసం స్థూపాలు నేర్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మోదీ ప్రధాని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, సర్పంచులు నూకా జైపాల్‌రెడ్డి, జరుగు నారాయణరెడ్డి, పోలి పాపిరెడ్డి, వైసీపీ నాయకులు రమేష్, సెక్రటరీ భారతీ, భానుప్రకాష్ శివ, అంగన్‌వాడీ కార్యకర్తలు, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పౌర్ణమి సీతారాముల కల్యాణం

ఒంటిమిట్ట సెప్టెంబర్ 29 ప్రబాతవార్త:

స్థానిక కోదండరామాలయంలోశుక్రవారం సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి నెల పౌర్ణమి రోజున ఆలయంలో సీతారాముల కల్యాణంను నిర్వహిస్తారు. అందులో బాగంగా శుక్రవారం ఉదయం సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. వేకువజామునే మూల విరాట్‌లకు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఉత్స వ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణ వేదిక పై ఆశీనులను చేశారు. వేద మంత్రోచ్చారణ మధ్య కల్యాణ తంతును ఆలయ అర్చకులు వీణరాఘవాచార్యులు, మనోజ్‌కుమార్ రఘులు ప్రారంభించారు. సరిగ్గా 10.30 నిమిషములకు ఉత్స వ మూర్తులపై జిలకరా బెల్లం ఆమర్చారు. తరువాత మాంగల్యా దారణ గావించారు. భక్తులు ఆదిక సంఖ్యలో పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఆదికారులు, భక్తులు పాల్గోన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజల పట్ల శ్రీరామరక్ష

రామాపురం, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల పట్ల శ్రీరామ రక్షగా నిలుస్తుందని మార్కెట్ కమిటీ ఛైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లి పంచాయతీ కొత్తపల్లిలో శనివారం ఆ గ్రామ సర్పంచ్ నాగభూషణ్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జగనన్న సురక్షపై పల్లెలో ఆరోగ్య సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ పరిధిలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటా వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య సేవలు పొందాలని వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు సలహాలు, సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో 7 రకాల పరీక్షలు చేయడం, అవసరమైన మందులు, మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరంలో అందించే సేవలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. డా.వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం పొందడం ఎలా? అనే కరపత్రాలు ఇంటింటా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు తహసీల్దార్ టీం, ఎంపీడీవో టీంలు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాలపై నివారణ చర్యలు

ప్రొద్దుటూరు క్రైం, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు ఏఎస్పీ ప్రేరణకుమార్ ఆధ్వర్యంలో రహదారి ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా ప్రొద్దుటూరు పట్టణంలో మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై నూతన మోటారు వాహనాల చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ యుగంధర్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే రూ.10వేలు జరిమానాతో పాటు 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందని తెలిపారు. అంతేకాకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మితి మీరిన వేగంతో వాహనాలు నడపడం, ద్విచక్ర వాహనంపై ముగ్గురు ప్రయాణించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## 5వ విడత వైఎస్ఆర్ వాహనమిత్ర పంపిణీ



జమ్మలమడుగు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:

వైఎస్ఆర్ వాహనమిత్ర 5వ విడత నిధులను విజయవాడ విద్యాధరపురంలో జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలో నిధులను విడుదల చేశారు. వైఎస్ఆర్ జిల్లా కడప కలెక్టరు కార్యాలయంలో సీఎం ప్రసంగాన్ని ఆసక్తిగా తిలకించి సీఎం సందేశ పత్రాలను డ్రైవర్లకు అందజేశారు. ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) ఛైర్‌పర్సన్ బడిగించల విజయలక్ష్మీ మరియు బడిగించల చంద్రమౌళి జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ ఫోన్ ద్వారా పాత్రికేయులకు తెలిపారు. వాహన మిత్ర ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 2,75,931 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున వారి ఖాతాలో జమ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, టీటీడీ బోర్డు మెంబర్ యానాదయ్య, డీఆర్‌ఓ పలువురు రవాణా శాఖాధికారులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ పోషణ అభియాన్ వారోత్సవాలు

ఓబులవారిపల్లె, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ పోషణ అభియాన్ వారోత్సవాలు శుక్రవారం ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్ రెడ్డి, ఎంపీడీవో విద్యారావులు ఎంపీపీ కేరళ నాగమ్మ తదితరులు ఓబులవారిపల్లె మండలంలోని వై.కోట గ్రామంలో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలన్నీ అర్హులకు అందేలా చూసి పిల్లలకు అంగన్‌వాడీ ద్వారా వస్తున్న పౌష్టికాహారాలు పిల్లలకు పుస్తకాలు, యూనిఫాం, ఐడీ కారడ్డులు పంపిణీ చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజరు అనసూయమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జగనన్న ఆరోగ్య సురక్షకు ఏర్పాట్లు పూర్తి

దువ్వూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎదమడక గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ రమాకుమారీలు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ప్రపారంభిస్తారని ఇప్పటికే ఎదమడక గ్రామ సచివాలయ పరిధిలోని నారాయణపల్లె, ఎదమడక గ్రామాల్లో సర్వే పూర్తి చేశామన్నారు. సర్వేలో తేలిన వివిధ వ్యాధులు గల వారిని గుర్తించి ఆరోగ్య శిబిరానికి తరలించి వైద్య పరీక్షలు ఎనిర్వహిస్తారన్నారు. శనివారం జరిగే ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు వస్తున్నట్లు తెలిపారు. సచివాలయ పరిధిలోని ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. అలాగే ఏర్పాట్లను స్థానిక వైద్యాధికారి షమీరా, వైద్యసిబ్బంది పరిశీలించారు.

## ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ గురించి అవగాహన పెంచుకోవాలని దేవళంపల్లి పీహెచ్‌సీ డా.సుమలత సూచించారు. శుక్రవారం మండలంలోని బూతగుంటపల్లి, మద్దిచెట్టు, నెహ్రూనగర్ గ్రామంలో ప్రజా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హెచ్ఐవీ నిర్ధారణ పరీక్షలు ఎనిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. యువతీ యువకులకు రక్త పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ దీప్తి, డీఈవో రమణ, ఏఎన్ఎం ఆశా వర్కర్లు మరియు ప్రాజెక్టు మేనేజరు స్వాతి, ఏఎన్ఎం నాగరాణిణి, ఓఎన్‌డబ్ల్యూ చక్రపాణిణి, చంద్రకళ, విజయలక్ష్మీ, పీఈ సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి చేయాలి



సంబేపల్లె, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:

స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో దేశాభివృద్ధి కోసం కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా సంబేపల్లె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నా భూమి నా దేశం కార్యక్రమాన్ని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శంకరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులందరూ జాతీయ నాయకుల చిత్రపటాలను ప్రదర్శించి వేష ధారణలో అలరించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పనకు చర్యలు

ఆర్డీఓ ఎంఎస్ మురళి



మదనపల్లె, సెప్టెంబర్ 29 ప్రభాతవార్త :

పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని ఆర్డీఓ ఎంఎస్.మురళి తెలిపారు. శుక్రవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఎన్నికల కోసం వినియోగించే పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు ఉండాలన్నారు. నియోజకవర్గ పరిధిలో 250పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాలకు అన్ని పక్కా భవనాలు ఉన్నాయన్నారు. దివ్యాంగులు పోలింగ్ స్టేషన్‌కు వచ్చే వెళ్ళేందుకు వీలుగా ర్యాంపులు నిర్మించాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా రాజకీయ పార్టీ నాయకులు తెలియజేయాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, తహశీల్దార్లు మంజుల, మహబూబ్‌చాంద్, దైవదీన, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, నిమ్మనపల్లె వైసిపి నాయకులు ఆర్ఐ వెంకటరమణారెడ్డి,ఆమ్ ఆద్మీపార్టీనేత క్రిష్ణమూర్తి,సిపిఐ,సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## పోటా పోటీగా సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ జిల్లా ఎంపికలు

రాయచోటి, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:

ఉమ్మడి కడప జిల్లాలో స్కూలు గేమ్స్ సాఫ్ట్ బాల్, బేస్‌బాల్ పోటీలు రసవత్తరంగా జరిగాయి. అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మాసాపేట నందు అండర్-14, 17 బాల బాలికల ఎంపికలు ఘనంగా నిర్వహించారని కడప జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ బి.అరుణకుమారి మరియు అన్నమయ్య జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ వసంత ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ ఎంపికలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివకుమార్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ నియోజకవర్గ బాధ్యులు జగదీశ్వరయ్య ఆధ్వర్యంలో జరిగాయి. ఈ ఎంపికల్లో ఉమ్మడి కడప జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. దాదాపు 600 మంది క్రీడాకారులు ఈ ఎంపికల్లో పాల్గొన్నారని సూచించారు. ఈ ఎంపికలు నిష్పక్షపాతంగా నిర్వహించడం జరిగిందని నియోజకవర్గ బాధ్యులు జగదీశ్వరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ పీఈటీ స్కూలు అసిస్టెంట్ పీఈటీ అసోసియేషన్ కడప, అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్‌రెడ్డి, వీరాంజనేయులు, ఫిజికల్ డైరెక్టర్లు రవిరాజు, రెడ్డయ్య, రామకృష్ణంరాజు, రవీంద్రరాజు, రమేష్ యాదవ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భవ్యశ్రీ హంతకులను కఠినంగా శిక్షించాలి

కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:



ఇంటర్ చదువుతున్న భవ్యశ్రీని అత్యంత దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని రెవల్యూషనరీ విద్యార్థి సంఘం కడప నగరంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా, పెనుమూరు మండలం, వేణుగోపాలపురం వడ్డెర కులానికి చెందిన 17 సంవత్సరాల భవ్యశ్రీ ద్వితీయ సంవత్సరం చదువుకుంటుండగా పెనుమూరు మండలానికి చెందిన ముగునగరు యువకులు బాలికను ప్రేమ పేరుతో వంచించి దారుణంగా హత్య చేయడం దుర్మార్గమన్నారు.

## మహిళలను నమ్మించి మోసగించిన సీఎం జగన్

వేంపల్లె, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :



మద్యపాన నిషేధం విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మహిళలను నమ్మించి మోసగించాడని, మాట తప్పాడని, మడమ తిప్పాడని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఏరుదాటినంత వరకు ఓడ మల్లన్న, దాటిన తరువాత బోడి మల్లన్న అన్నట్లుంది అని ఆయన ఎద్దేవా చేశారు. కాపురాల్లో మద్యం చిచ్చుపెడుతోంది మానవ సంబంధాలు ధ్వంసమై పోతున్నాయి. అందుకే అధికారంలోకి వచ్చిన తరువాత 3దశల్లో మద్యాన్ని నిషేధిస్తాం.. మద్యాన్ని 5స్టార్ హోటళ్లకు మాత్రమే పరిమితం చేస్తామని వైకాపా తన ఎన్నికల మేనిఫెస్టో 2019లో స్పష్టంగా పేర్కొందన్నారు. మహిళలు నమ్మి ఓట్లు వేశారు.. అధికారంలోకి ప్లేటు ఫిరాయించారన్నారు. రివర్స్ గేర్ వేశారని ఆయన అన్నారు. అమ్మఒడి, చేయూత, ఆసరా, విద్యాదీవెన, తదితర పథకాల ద్వారా ప్రభుత్వం ఇచ్చే డబ్బు నాన్న బుడ్డికి చాలడం లేదన్నారు. మద్యపాన నిషేధం వైకాపా నవరత్నాలలో ఒకటని, ఇది నకిలీ రత్నం, రంగురాయిగా, గుండ్రాయిగా మారడం శోచనీయం అన్నారు. నమ్మించి మోసగించినందుకు రాబోయే ఎన్నికల్లో మహిళలే జగన్ పార్టీని ఓడిస్తారని తులసిరెడ్డి అన్నారు.

## పేదల అభ్యున్నతి ఆకాంక్షించే ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

పులివెందుల, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :



పేదల అభ్యున్నతి ఆకాంక్షించే ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని బయమ్మతోట, రవిబుక్‌స్టాల్, జెండామానువీధి, తదితర ప్రాంతాల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి గడపకు వెళ్లి కరపత్రాలు పంపిణీచేశారు. ప్రతి ఒక్క కుటుంబానికి జగనన్న ప్రభుత్వంలో జరిగిన మంచిని వైఎస్ మనోహర్‌రెడ్డి ప్రజలకు తెలిపారు. అలాగే భవిష్యత్తులో జరగబోయే ఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డికి, అవినాష్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వల్లెపు వరప్రసాద్, సివిల్ సప్లైస్ డైరెక్టరు దాసరి హాల్ గంగాధర్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరాలు జరగకుండా అప్రమత్తంగా ఉండండి



వేంపల్లె, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :

ఆయా పోలీసుస్టేషన్ల పరిధిలో నేరాలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని వైఎస్ఆర్ జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశించారు. శుక్రవారం పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్‌తో కలిసి ఆయన వేంపల్లె, త్.కె.వ్యాలీ పోలీసుస్టేషన్లను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. వేంపల్లె పోలీసుస్టేషన్ ఆవరణలని పరసర ప్రాంతాలను పరిశీలించారు. పోలీసుస్టేషన్ పచ్చదనంతో, ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొందని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే సిబ్బంది పనితీరు గురించి ఎస్సై తిరుపాల్‌నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో, పబ్లిక్ ప్రదేశాల్లో డ్రగ్స్, ఛైల్డ్ మ్యారేజ్‌లు, దిశ యాప్, మహిళలపై జరిగే నేరాలు, సైబర్‌క్రైమ్ మోసాలు, తదితర విషయాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం భద్రత చర్యలపై పోలీసు అధికారులకు తగిన సలహాలు, సూచనలు చేశారు. అంతేకాకుండా ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాట్, ముఖ్యమంత్రి బస చేసే గెస్ట్‌హౌస్, హెలిప్యాడ్, తదితర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ గోవిందురెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## పాత్రికేయుల పాత్ర చాలా కీలకం

పోరుమామిళ్ళ రూరల్, సెప్టెంబర్ 29ప్రభాతవార్త:



సమాజంలో పాత్రికేయుల పాత్ర చాలా కీలకమని ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. గురువారం ఆప్కాస్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. కళ్యాణ్ చక్రవర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన పాత్రికేయులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ ఏ సమస్య వచ్చినా పార్టీలకు అతీతంగా నిక్షప్రక్షపాతంగా వార్తలు అందించడంలో ప్రింట్, ఎలక్ట్రాక్ మీడియా విలేకరుల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.రమణ, శేషారెడ్డి, ప్రగతి శ్రీను, అక్కయ్య, వెంకట్రామిరెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీకాంత్, కేశవరెడ్డి, బాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేతకు ఘనస్మానం

రైల్వేకోడూరు రూరల్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గ ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా సాయివికాస్‌రెడ్డి వారు అందజేస్తున్న సేవలను గుర్తిస్తూ రైల్వేకోడూరు పట్టణంలోని విక్టరి పాఠశాల అధినేతలు నరసింహారెడ్డి, రామక్రిష్ణారెడ్డిలు సాయివికాస్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరికి ఐశ్వర్యం ఉంటుంది కాని.. పంచేవారు కొందరే ఉంటారని నరసింహారెడ్డి అన్నారు. ముఖ్యంగా రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన ముక్కా ఫౌండేషన్ అధినేత రూపానందరెడ్డి తనయుడు పిలిస్తే పలికే నాయకుడిగా అందరికి సహాయం చేయడంలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటున్నారని అన్నారు. ముఖ్యంగా తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజామన్ననలను పొందుతున్న ముక్కా సాయివికాస్‌రెడ్డిని విక్టరి పాఠశాల యాజమాన్యంతో పాటు చిన్నారులు గజమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానాన్ని నిర్వహించి పేదల సేవే పరమార్థంగా ఉన్నా సాయివికాస్‌రెడ్డి అంచలంచెలుగా ఎదగాలని వారికి బంగారు భవిష్యత్తు త్వరలో ఉందని వారు అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహ్మద్‌బాషా, రాము, బాలాజి, చిన్నయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## లైసెన్సులేని తుపాకులతో అడవి జంతువులను వేటాడటం నేరం

అన్నమయ్య జిల్లా డీఎస్పీ మహబూబ్‌బాషా

పీలేరు, సెప్టెంబరు 29 ప్రభాతవార్తః



స్థానిక సీఐ మోహన్‌రెడ్డి, ఎస్సై నరసింహుడులకు అందిన రహస్య సమాచారం మేరకు తమ సిబ్బందితో మండలంలోని రేగళ్ల గ్రామం బోయపల్లెకు చెందిన ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారితో పాటు వారివద్ద ఉన్న రెండు నాటు తుపాకులు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ మహబూబ్‌బాషా తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రేగళ్ల గ్రామం బోయపల్లెకు చెందిన నారాయణ కుమారుడు బాలకష్ణ, గంగయ్య కుమారుడు గంగాధర్ వీరిద్దరూ లైసెన్సు లేని నాటు తుపాకులతో అడవి జంతువులను వేటాడుతుండడంతో రాబడిన సమాచారంతో ఇద్దరిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు డీఎస్పీ మహబూబ్‌బాషా తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేని లైసెన్సు లేని తుపాకులతో అడవి జంతువులను వేటాడటం నేరమని ఇలాంటి నేరాలకు పాల్పడితే శిక్షార్హులౌతారని హెచ్చరించారు.

## చిరుధాన్యాల వాడకంతో సంపూర్ణ ఆరోగ్యం



పులివెందుల రూరల్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :

చిరుధాన్యాల వాడకంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆహారవిజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.సర్దార్‌బేగ్ అన్నారు. పులివెందులలోని కళాశాలలో ఆంగ్రూ వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా చిరుధాన్యాల విలువ జోడింపు క్రయ, విక్రయాలు, పరిశ్రమల అభివృద్ధిపై శుక్రవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిన్నప్పల చేతుల మీదుగా చిరుధాన్యాల అధ్యయన దీపిక బుక్‌లెట్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం

- ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:



కమలాపురం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య, వ్యవసాయ, విద్యా, హౌసింగ్, మండల అభివృద్ధి, విద్యుత్తు, అంగన్‌వాడీ, తదితర శాఖలపై సంబంధించిన విషయం అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులపై అధికారులను అభినందించారు. అసంపూర్ణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రజలకు సమస్యలు తీర్చే విధంగా అధికారులు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ద్రితి గుండె, ప్రసూతి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం



ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :

సమాజంలోని పేద పీడిత రోగులకు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా మార్గంతో వైద్య సేవలను అందించాలని,ఈ ఆస్పత్రి సేవలను స్థానిక ప్రజలు వినియోగించుకోవాలని స్థానిక ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని బొల్లవరం రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన ద్రితి గుండె మరియు ప్రసూతికి సంబంధించిన సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు గుండె జబ్బులతో ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారి కోసం ఇక్కడ ప్రత్యేక ఆస్పత్రిని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ఆస్పత్రి అధినేత డాక్టర్ పేర్ల వెంకట చెంచయ్య, డాక్టర్ అనూషలను ప్రత్యేకంగా అభినందించారు. ప్రొద్దుటూరులో ప్రధమంగా కార్డియాలజీ ఆస్పత్రిని అందుబాటులోకి తేవడం సంతోషదాయకమన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే సకాలంలో గుండె సంబంధ చికిత్సలు చేయించుకునేందుకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందని సూచించారు. ఆస్పత్రి డాక్టర్లు డాక్టర్ పేర్ల వెంకట చెంచయ్య, డాక్టర్ అనూషలు మాట్లాడుతూ తాము గతంలో నంద్యాలలోని శాంతి రామ్, హైదరాబాద్ లోని హృదయాలయాల్లో పని చేశామని స్టంట్లు ఏర్పాటులో ప్రత్యేక అనుభవం గడించామని ఎవరికైనా హార్ట్ ఎటాక్ సంభవిస్తే 24 గంటల్లో చికిత్స చేయించుకుంటే గుండె పదిలంగా ఉంటుందన్నారు. తమ ఆస్పత్రిలో డైరెక్ట్ గా స్టంట్ వేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సేట్ గురెడ్డి,చాపాడు మాజీ మండలాధ్యక్షుడు గురివిరెడ్డి, వైసిపినాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి, ఎం.వి. మురళీధర్రెడ్డి, పట్టణంలోని ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు

వేంపల్లె, సెప్టెంబరు 29, ప్రభాతవార్త :



శ్రీసత్యసాయి సేవా సంస్థలు నిర్వహించే రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలలో భాగంగా వేంపల్లె సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో కన్వీనరు కుంచా సాయినాథ్ విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. 3 అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు ఆచార్య దేవోభవ, జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రకృతియే ఉత్తమ గురువు, డిగ్రీ కళాశాల విద్యార్థులకు మానవత్వమును పెంపొందించు విద్యావశ్యకత అంశాలపై ఈనెల 26, 27, 29 తేదీలలో పరీక్ష నిర్వహించామని తెలిపారు. వేంపల్లె పట్టణంలోని డాక్టర్ వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల, తలిశెట్టి సుబ్రహ్మణ్యం జడ్పీ ఉన్నత పాఠశాల, తలిశెట్టి శేషమ్మ జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, తేజ, ఉషాకిరణ్, చైతన్య, శ్లోకా పాఠశాలలు, దేవి జూనియర్ కళాశాల, తదితర విద్యా సంస్థల్లో 700మంది విద్యార్థులు ఈ వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు పుల్లగూర గోవర్ధన్, కొప్పరపు శివ, కిరణ్, గొర్లమందల సుజాత, కుంచా మునికుమారి, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గుండె పరీక్షలు

బద్వేలు అర్బన్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:



ప్రపంచ గుండె దినోత్సవ సందర్భంగా బద్వేలు పట్టణంలోని ఏపీ ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విశ్రాంతి ఉద్యోగులకు గుండెకు సంబంధించిన వ్యాధులను నిర్ధారణ చేయుటకు ఈసీజీ,ఎకో ద్వారా గుండెకు సంబంధించిన వ్యాధులను నిర్ధారించుటకు పరీక్షలు చేసి వారికి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బద్వేలు ఎమ్మెల్యే డా.సుధా విచ్చేసి గుండెకు సంబంధించిన వ్యాధులను నిర్ధారణ చేసేందుకు ప్రముఖ గుండె నిపుణులను డా.శ్రావణ్‌కుమార్‌రెడ్డి బద్వేలుకు రావడం సంతోషకరమన్నారు. ప్రతి విశ్రాంతి ఉద్యోగులు గుండె పరీక్షలు చేయించుకొని సూచనలు, సలహాలు పాటించాలన్నారు. గుండె దినోత్సవం సంవత్సర్భంగా 15 మంది డాక్టర్లు ఆధ్వర్యంలో పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. 30 మందికి పైగా వచ్చినట్లు తెలిపారు. వారికి బీపీ, షుగర్ తదితర టెస్టులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మీనాక్షిరెడ్డి, డా.గోపాలకృష్ణయ్య, చక్రధర్‌రెడ్డి, మీనాక్షిరెడ్డి, డా.పాలకృష్ణయ్య, చక్రధర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, దినేష్, హరికిరణ్, కోటటా సుమాన్, డాక్టర్లు పాల్గొన్నారు. సంఘ సభ్యులు, కార్యదర్శి సత్య బ్రహ్మయ్య, కోశాధికారి గంగన్న, అధ్యక్షులు రామసుబ్బారెడ్డి, రాఘవరెడ్డి, ఆర్గనైజేషన్ సెక్రటరీ మల్లపాటి పిచ్చయ్య, అసోసియేషన్ అధ్యక్షుడు గంజిపుట్టి పుల్లయ్య పాల్గొన్నారు.

## పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయించాలి

లక్కిరెడ్డిపల్లె, సెప్టెంబరు 29, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె డివిజన్ పరిధిలోని పంట సాగు చేసిన ప్రతి రైతు ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయించాలని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జయరాణి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో లక్కిరెడ్డిపల్లె, రామాపురం, గాలివీడు, వీరబల్లి మండలాలకు చెందిన వ్యవసాయ ఆర్బీకేల సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆలస్యంగా వర్షాలు కురిశాయి కావునా ఉలవలు, అవసరమైన ప్రతి రైతుకు అందించాలన్నారు. డివిజన్ పరిధిలో నాలుగు మండలాలకు 1826 క్వింటాళ్లు ఉలవలు వచ్చాయని అందరికీ అందేటట్లు చూడాలన్నారు. ఈకేవైసీ తప్పనిసరిగా చేయించాలన్నారు. ఆర్బీకేలలో ఎరువులు రైతులకు సక్రమంగా అందించాలన్నారు. పంట సాగు చేసుకొని బాబూరావు నాగమణి, స్వాతి, మురళీధర్ పాల్గొన్నారు.


వార్త



ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్

విలేకర్లు కావలెను

తెలుగు దినపత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దినపత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను

కావలసిన సెంటర్లు

అన్నమయ్య జిల్లా :
బి.కొత్తకోట, పెద్దతిప్పసముద్రం, మొలకలచెరువు, కురబలకోట.
వైఎస్ఆర్ జిల్లా : ముద్దనూరు, యర్రగుంట్ల, మైలవరం, పెద్దముడియం, బద్వేల్ రూరల్, జమ్మలమడుగు రూరల్, వల్లూరు, చెన్నూరు

ఇంటర్వ్యూ తేది : 02-10-2023

మీ పూర్తి బయోడేటాతో క్రింది చిరునామాలో సంప్రదించలరు

వార్త కార్యాలయం, హౌసింగ్ హోర్డు కాలనీ, కడప.
సెల్ : 9848787289, 9491490468,